క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున మొగిలిచర్ల వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఇసుక లోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్‌పై దాడిచేసి పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

హంతకులను వెంటనే అరెస్టు చేయాలి

ఉలవపాడు: దళిత మహిళ బసివి గుండమ్మను అత్యంత కిరాతకంగా పొలంలో ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన హంతకులు రాఘవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సోమప్ప, సుబ్బారెడ్డి, నాగరాజు, లక్ష్మన్నను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎం ఎల్ న్యూ డెమాక్రసీ కార్యదర్శి నాగరాజు, ఐయఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మోహన్ డిమాండ్ చేశారు. అధికారం ఉందని మహిళను హత్య చేయడంతోపాటు అండగా ఉన్న పురుషోత్తం రెడ్డిని విచక్షణా రహితంగా దాడి చేశారని ఇలాంటి దుశ్చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి హంతకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

తెట్టు వద్దే విమానాశ్రయం ఏర్పాటు చేయాలి

ఉలవపాడు: గత ప్రభుత్వం గుడ్లూరు మండలం తెట్టు వద్ద ఏర్పాటుచేస్తామని ప్రకటించిన విమానాశ్రయం అక్కడే నిర్మించాలని 139 బీసీ కులాల రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం దీన్ని మార్చి దగదర్తి వద్ద నిర్మించాలనే ఆలోచన మానుకోవాలని తెలిపారు. తెట్టు వద్ద విమానాశ్రయానికి సంబంధించి భూమి కూడా రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు పంపిన పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం తెట్టు వద్ద విమానాశ్రయం ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. విమానాశ్రయానికి అవసరమైన భూమి ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్



టంగుటూరులో విద్యార్థులు

టంగుటూరు: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, పిల్లలు పుస్తకాలు చదవాలని గ్రంథాలయ నిర్వహకుడు జి. వర్ధనరాజు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలతో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలన్నారు.

అట్రాసిటీ రిలీఫ్ ఫండ్ విడుదల చేయాలి



మంత్రి స్వామితో బిళ్లా చెన్నయ్య, కార్యకర్తలు

టంగుటూరు: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ ఫండ్ విడుదల చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా చెన్నయ్య రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కోరారు. తూర్పునాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లా చెన్నయ్య మాట్లాడుతూ ఒంగోలు నగరంలో అంబేడ్కర్ ఆడిటోరియం స్టడీ సర్కిల్ నిర్మించాలని, రాష్ట్రంలో పేదల భూములను ఆక్రమించుకొని దౌర్జన్యాలు చేస్తున్న అగ్రకులాల దౌర్జన్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి దళిత ప్రజలకు అందాల్సిన అన్ని పథకాలను అందజేయాలని వినతి పత్రం అందించారు.

సాయిబాబా ఆలయంలో అఖండ సప్తాహ పూజలు



బాబా గుడిలో ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవస్థానంలో సాయి అఖండ సాయి సప్తహం పూజ ఆదివారం రెండో రోజు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం బాబా వారికి కాకడ హారతి, అభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి. విశిష్ట పూజల్లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సానికొమ్ము రంగనాయకులరెడ్డి దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో సాయి బిక్షా కార్యక్రమం పట్టణ పురవీధుల్లో జరిగింది. దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మరావు, కమిటీ సభ్యులు వీసీ రామశాస్త్రి, ఏసీ చెంచులు, తంగుటూరి గోవిందరావు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మండల వెంకటేశ్వర్లు, బద్వేటి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.



పామూరు: చావిడిలో గ్రామోత్సవానికి సిద్ధమవుతున్న పీర్ల గుమ్మటం



చావిడిలో ముస్తాబైన పీర్లు



విద్యుత్ దీప అలంకరణలో పీర్ల చావిడ్లు

భక్తిశ్రద్ధలతో మొహర్రం చిన షరిగత్తు వేడుకలు



సయ్యద్ మకానంలో ప్రత్యేక పూజలు



మయాన మకాన్‌లో విశిష్ట పూజలు



పీర్ల చావిడ్లలో పూజలు

కనిగిరి రూరల్: ఇమామే హసన్, ఇమామే హుస్సేన్, ఇమామే ఖాశిం వంశీకుల త్యాగ నిరతికి ప్రతీకగా, మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం చిన షరిగత్తు వేడుకలు కనిగిరిలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొహర్రం (పీర్ల పండుగ) పురస్కరించుకుని పట్టణంలోని మయాన (పఠాన్) మకాన్, సయ్యద్ మకాన్, మంగలి మాన్యం, టకారిపాలెం పీర్ల చావిడ్లు(అషూర ఖాన)లను విద్యుత్ దీప పూల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. మొహర్రం చిన షరిగత్తు సందర్భంగా సయ్యద్ మకానంలో ఇమామే హసన్, ఇమామే హుస్సేన్ తదితర నామకరణాలు కల్గిన పీర్ల(హజరత్)లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సయ్యద్‌మకానంలో ×ఇమామే ఖాశింకు సేరా బాంద్‌నా₹ కార్యకమాన్ని ముజావర్లు అత్యంత నియమ నిష్టలతో జరిపారు. మయాన మకాన్‌లో బారాయిమామ్, పాదిలి సాహెబ్, హసన్, హుస్సేన్ తదితర నామకరణాలు కల్గిన పీర్లకు విశిష్ట పూజలు చేశారు. టకారిపాలెం, మంగలిమాన్యంలో గిద్దలూరి సాహెబ్, ఖాశిం సాహెబ్, హసన్, హుస్సేన్ పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కుబడులు ఉన్న వారు పీర్ల చావిడి వద్దకు వచ్చి నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా పీర్ల చావిడ్ల అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు. కుల, మత వర్గాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో మొహర్రం చిన షరిగత్తు సందర్భంగా పీర్ల గ్రామోత్సవ వేడుకలు అత్యతం వైభంగా జరిగాయి.

పామూరు: హిందు, ముస్లింలు మతసామరస్యంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే పీర్లపండుగ (మొహర్రం) వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎస్‌పురంరోడ్డు, పూలమార్కెట్ సెంటర్, గోపాలపురం గ్రామాల్లో చావిళ్లను సుందరంగా తీర్చిదిద్దగా హిందు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీర్లకు మొక్కుతున్నారు. సోమవారం చినసరిగత్తుకు ముజావర్లు ఏర్పాట్లను పూర్తిచేస్తున్నారు.



విశిష్ట అలంకరణలో సీతా, రామ, లక్ష్మణ, హనుమంత మూల విగ్రహమూర్తులు



ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో కోదండరామస్వామి ఆలయం

కోదండరామస్వామి తిరునాళ్ల ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

పామూరు: స్థానిక వడ్డెపాలెంలో కోదండరామస్వామి వార్షిక తిరునాళ్ల అర్చకుల వేద మంత్రాల నడుమ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్చకులు రుత్వీకరణ, పుణ్యాహవచనం, గణపతి హోమం నిర్వహించారు. అనంతరం రాత్రికి నవగ్రహ అష్టదిక్పాలక హోమాలు జరిపించారు. ముందుగా సీతా, రామ, లక్ష్మణ, హనుమంత మూల విగ్రహమూర్తులకు అర్చకులు వేదమంత్రాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. విశిష్ట పూజల అనంతరం భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎంఈఓల సంఘ అధ్యక్షునిగా రామిరెడ్డి



రాజాల కొండారెడ్డి



దేవిరెడ్డి రామిరెడ్డి



యువి నారాయణరెడ్డి



ఆర్ శ్రీనివాసులు

కనిగిరి రూరల్: విద్యాశాఖ అధికారులు–2 సంఘం రాష్ట్ర కోశాధికారిగా రాజాల కొండారెడ్డి, జిల్లా అధ్యక్షునిగా దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గిరిధర శర్మలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. గుంటూరులో జరిగిన సమావేశంలో నూతన కమిటీలో కనిగిరి ప్రాంతానికి చెందిన ఎంఈఓలు నియమితులయ్యారు. అలాగే ఎంఈఓల సంఘం కనిగిరి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా యువీ నారాయణ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, మహిళా కార్యదర్శిగా బి.రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

35 మందికి వైద్య పరీక్షలు



నూకవరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మణిదీపిక

వలేటివారిపాలెం: మండల పరిధిలోని నూకవరంలో ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వలేటివారిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మణిదీపిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరిగి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘ కాలిక వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే స్థానిక ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, గర్భిణులకు అందుబాటులో ఉండి జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

వైభవంగా మహానివేదన, గోపూజ



స్వామివారి అభిషేకోత్సవంలో పాల్గొన్న కమిటీ, భక్తులు



మహానివేదన ప్రదక్షిణోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ, భక్తులు



గోపూజలో పాల్గొన్న ఆలయ కమిటీ, భక్తులు

సీఎస్‌పురం(పామూరు):

మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో మహానివేదన, గోపూజ, అభిషేకోత్సవం అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మలు వేదమంత్రాల నడుమ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోపూజా మందిరంలో గోపూజ నిర్వహించారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తివారి ఉత్సవ మూర్తులకు అభిషేకం, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయంచుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణ రెడ్డి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనం ఎంతో ముఖ్యం



ఉలవపాడు గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

ఉలవపాడు: ప్రతి విద్యార్థికి పుస్తక పఠనం ముఖ్యమని గ్రంథపాలకుడు దాసరికోటేశ్వరరావు తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు పరిశీలించి వాటిని చదవాలన్నారు. ఎక్కువ పుస్తకాలు చదివితే మంచి జ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థులతో నీతికథలు, మహనీయుల చరిత్రలు చదివించారు. అనంతరం విద్యార్థులతో పత్రికలను చదివించారు.

టంగుటూరులో మోస్తారు వర్షం



టంగుటూరులో వర్షం పడుతున్న దృశ్యం

టంగుటూరు: మండలంలో అన్ని గ్రామాల్లో ఆదివారం వర్షం కురిసింది. 25 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు గ్రామాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరాయి. సాగులో పంటలు ఏమీ లేకపోవడంతో పంట నష్టం జరగదని వ్యవసాయాధికారి స్వర్ణలత తెలిపారు. అలాగే పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారులు మాట్లాడుతూ వర్షం తర్వాత పచ్చి రొట్ట పంటలు వేసి కలియదున్ని భూమిని సారవంతం చేసుకోవాలని సూచించారు. టంగుటూరు పొగాకు వేలం కేంద్రం ఎదుట ఏర్పడిన భారీ గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనాలపై వెళ్లే వారు ఇబ్బందులు పడ్డారు.

వార్డులో పారిశుధ్యం అధ్వానం

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్



పారిశుధ్యం అధ్వానంపై చైర్మన్ గఫార్ ఫిర్యాదు చేస్తున్న వార్డు ప్రజలు

కనిగిరి రూరల్: వార్డులో కనీసం కాలువలు శుభ్రం చేయడం లేదని, పారిశుధ్య అధ్వాన్నంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌కు విన్నవించారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని పదో వార్డులో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ దాసరి మురళీ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మురికి నీటి కాలువలు తీయక పోవడంతో.. నీరు నిలబడిపోయి దుర్గంధం వెదజల్లుతుందని వాపోయారు. కాలువల్లో, వార్డుల్లో చెత్త సక్రమంగా తొలగించడం లేదని, వర్షాల కారణంగా దుర్వాసన వెదజల్లుతూ దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని తెలిపారు. దీంతో స్పందించిన చైర్మన్ గఫార్ వెంటనే వార్డులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వివరాలు తెలుసుకున్నారు. సుమారు 3 వేల జనాభా కల్గిన వార్డులో ఒక్కరే పారిశుధ్య కార్మికుడు పనిచేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండ్రోజుల్లో పారిశుధ్యం నిర్వహణపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీజనల్ వ్యాధులపై పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందు వల్ల సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ గఫార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంట్లో నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్డుపై వేయకుండా మున్సిపల్ కార్మికులకు అందచేయాలని, లేదా మున్సిపల్ చెత్త రిక్షాలో వేయాలని సూచించారు. మాజీ వార్డు సభ్యులు సయ్యద్ నాయబ్ రసూల్, థెరిస్సా సేవా సమితి నాయకుడు నారాయణ పాల్గొన్నారు.

రైల్వే పనులతో నీటికి తిప్పలు



టంగుటూరులో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

టంగుటూరు: టంగుటూరు నీటి సమస్యకు కారణంగా మారిన రైల్వే అభివృద్ధి పనులను పూర్తి చేసి ట్రాఫికుకు అంతరాయం లేకుండా చూడాలని అఖిలపక్ష నాయకులు స్థానిక రైల్వే స్టేషన్‌లో ఆదివారం తీర్మానించారు. టంగుటూరు గ్రామం పరిధిలోని 5 ఎల్‌సీ గేట్లలో, 2 మాత్రమే వాడుకలో ఉండగా, 3 గేట్లు పూర్తిగా మూసివేయడంతో ఇబ్బంది పడుతున్నారు. 193 ప్రధాన గేటు వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, దీనిని వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే రైల్వే అభివృద్ధి పనుల కారణంగా తాగు నీటి పైపులు తరచూ పగులుతూ ఉండటంతో దాహార్తి నెలకొందన్నారు. దీనిని వెంటనే పరిష్కరించాలని రైల్వే అధికారులు, కలెక్టర్, డీపీఓను కలవాలని అఖిలపక్షం తీర్మానించుకుంది. నాయకులు కొమ్ము కోటేశ్వరరావు, కాలేషాబేగ్, బొడ్డు సతీష్, బద్దిపూడి ఉదయ్, టంగుటూరి వెంకట్రావు, టి. ప్రభాకర్ పాల్గొన్నారు.